క్లుప్తంగా

వైభవంగా ద్వాదశి చక్రస్నానం



చక్రస్నానంలో పాల్గొన్న భక్తులు

ఆల్విన్‌కాలనీ: శిల్ప బృందావన్ కోదండ రామ స్వామి దేవస్థానంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం అనంతరం శనివారం ద్వాదశి చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా ఉజ్జయిని మహంకాళి నగర్‌కు చెందిన ఏనుగంటి శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు శబరియాత్రకు వెళ్లారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, బాలస్వామి, సంతోష్, కృష్ణ, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. సాయిగౌడ్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



కేపీహెచ్‌బీకాలనీ: శ్రీబెల్ రైస్ కంపెనీ ఎండీ రాఘవరెడ్డి, ముత్తూట్ జార్జ్ ఫౌండేషన్ సహకారంతో ఐడీపీఎల్ ఉద్యోగుల సంఘం కార్యాలయ సమీపంలోని లైబ్రరీ హాలులో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కిడ్నీ, గుండె, లివర్, షుగర్ వ్యాధులు, బీపీలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. వృద్ధులు, స్త్రీలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నేడు జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు

ఆల్విన్‌కాలనీ: జర్నలిస్టుల కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బండారు ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ఈసీజీ, 2డి ఈకో, ఆర్‌బీసీలతో పాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానందనగర్‌లోని బండారు ఆసుపత్రిలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు.

తుది దశకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే

- 1.43 లక్షల దరఖాస్తులు.. పూర్తయినవి 1.32 లక్షలు
- లబ్ధిదారుల ఎంపికపై మరో రెండు దశల్లో వడపోత
- తుది జాబితా గ్రామ /వార్డు సభల్లో ఖరారు
- నెలాఖరు కల్లా ఇళ్ల నిర్మాణ పనుల ప్రారంభానికి చర్యలు

సాక్షి,సిటీబ్యూరో: సొంత స్థలమున్న ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న దరఖాస్తుల పరిశీలన (సర్వే) కార్యక్రమం మేడ్చల్ జిల్లాలో తుది దశకు చేరుకుంది. నగర శివారు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని 13 పురపాలక సంఘాలు, 34 గ్రామ పంచాయతీల పరిధిలో 1,43,267 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 1,32,968 దరఖాస్తులకు సంబంధించిన సర్వే (పరిశీలన) కార్యక్రమం పూర్తయింది. సంక్రాంతి లోపు మిగతా దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం పూర్తికానుండటంతో.. మరో రెండు దశల్లో సర్వే టీమ్‌లు పరిశీలించిన దరఖాస్తులను పర్యవేక్షించి, అర్హులైన లబ్ధిదారుల తుది జాబితా ఖరారు చేయనున్నట్లు సంబంధిత అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

13 పురపాలికలు, 34 జీపీల్లో 450 టీమ్‌లు

జిల్లా వ్యాప్తంగా నిజాంపేట, జవహర్‌నగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ నగర పాలక సంస్థలు, దుండిగల్, కొంపల్లి, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, నాగారం, దమ్మాయిగూడ, ఘట్కేసర్, పోచారం, తూముకుంట మున్సిపాలిటీలతోసహా 34 గ్రామ పంచాయతీల నుంచి అందిన 1.43 లక్షల దరఖాస్తులను పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో అప్‌లోడ్ చేయడానికి 450 టీమ్‌లు నిరంతరంగా పని చేస్తున్నాయి. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం డిసెంబర్ నెలాఖరు వరకు పూర్తి కావాల్సిన్నప్పటికీ, డోర్‌లాక్, దరఖాస్తుదారులు అందుబాటులో లేకపోవటంతోపాటు పలు ఏరియాల్లో ఫోన్ సిగ్నల్ సమస్య కారణంగా సంక్రాంతి వరకు సర్వే కార్యక్రమాన్ని కొనసాగించాల్సి వస్తోందని గృహనిర్మాణ శాఖ అధికారవర్గాలు పేర్కొంటున్నాయి.

గత లబ్ధిదారులపై ఆరా

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధి పొందారా అనే విషయం సర్వే యాప్‌తో తెలిసిపోతున్నట్లు తెలుస్తోంది. దరఖాస్తుదారులు ప్రస్తుతం ఉంటున్న ఇంటి వివరాలు, గదులు, కుటుంబ సభ్యుల వివరాలు తదితర వివరాలు సేకరిస్తున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన స్థలం ఉందా? ఉంటే వాటికి సంబంధించిన ధ్రువపత్రాలు, లేకపోతే ఇంటిపన్ను రసీదు, కరెంటు బిల్లు తదితర పత్రాలను స్కానింగ్ చేస్తున్నారు. దరఖాస్తుదారుడి ఫొటోతో పాటు ఇంటి స్వరూపానికి సంబంధించిన మూడు చిత్రాలు తీస్తున్నారు. తల్లిదండ్రులతో పాటు కుమారులు పెళ్లి చేసుకుని, ఒకే ఇంట్లో వేర్వేరుగా నివాసముంటున్న వారు ముందే దరఖాస్తు చేసుకుని ఉంటే వారికి అదే స్థలంలో వేర్వేరుగా సర్వే చేస్తున్నారు.



వేగవంతానికి గృహ నిర్మాణ శాఖ పునరుద్ధరణ

ఇందిరమ్మ పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వేగవంతం కోసం జిల్లా గృహనిర్మాణ శాఖకు మళ్లీ పునరుద్ధరించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను రద్దు చేసిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో గత బీఆర్‌ఎస్ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకాన్ని ఆర్‌అండ్‌బీ, పీఆర్ శాఖలు పర్యవేక్షించాయి. దివంగత నేత వైఎస్‌ఆర్ ప్రభుత్వం హయాంలో గృహనిర్మాణ శాఖ చేపట్టిన ఇందిరమ్మ పథకం విజయవంతం కావటంతో.. రద్దు అయిన గృహనిర్మాణ శాఖకు కాంగ్రెస్ ప్రభుత్వం పునరుద్ధరించింది. దీంతో మేడ్చల్ జిల్లాకు గృహనిర్మాణ శాఖ పీడీగా రమణమూర్తిని నియమించిన సర్కారు ముగ్గురు డీఈఈలతో సహా ఇద్దరు ఏఈలను కూడా నియమించింది.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



యూనిఫాం ఆవిష్కరిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ, సీడీపీఓ కవిత

ఆల్విన్‌కాలనీ: చిన్నారులకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అంగన్‌వాడీ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలు, యూనిఫాంను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఏక రూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని నిర్ణీత సమయంలో అందించాలని సూచించారు. అన్ని రకాల వసతులు కల్పిస్తూ పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలన్నారు. ఏ చిన్న సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. శేరిలింగంపల్లి ప్రాజెక్టు సీడీపీఓగా బాధ్యతలు స్వీకరించిన కవిత గాంధీని కలిశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్లు కోమలి, మాధురి, జ్యోతి, టీచర్లు పాల్గొన్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి



లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శేరి సతీష్ రెడ్డి తదితరులు

కూకట్‌పల్లి: లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంజీవరావు, తమ్మినేని ప్రవీణ్‌కుమార్, ఫణీంద్ర కుమార్, రేష్మ, మారుతి, పొన్నం రజిత, జోజమ్మ, అరవింద చౌదరి, గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



పంచశీల స్కూల్‌లో లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి, స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి అంబటి శ్రీనివాస్, పంచశీల శ్రీనివాస్ నివాళులర్పించారు. - మూసాపేట

రమ్యా గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ పునర్‌నిర్మాణం



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీ 3వ ఫేజ్ రమ్యా గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టి 15 సంవత్సరాలైంది. దీంతో ఆ వాకింగ్ ట్రాక్ దెబ్బతిని వాకింగ్ చేయడానికి వీలులేకుండా ఉంది. ఈ విషయాన్ని కాలనీ వాసులు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి శనివారం వాకింగ్ ట్రాక్‌ని పరిశీలించారు. తన సొంత ఖర్చులతో నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కట్టా నరసింగరావు, కాముని నర్సింహారెడ్డి, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, జాలారి శివ, నారాయణ రావు, రవీందర్‌రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరం



శ్రీసాయి విద్యానికేతన్‌లో..

మూసాపేట: మూసాపేటలోని శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్‌లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గార్లపాటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచశీల పాఠశాలలో...

పంచశీల స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పతంగి తయారీ, చిత్రలేఖనం, మెహందీ వంటి వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ జ్ఞాపకార్థం కేపీహెచ్‌బీ కాలనీలో శేరి మమతా సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అందమైన రంగవల్లులు వేశారు. ప్రతిభ కనబర్చిన మొదటి ఆరుగురికి ప్రత్యేక బహుమతులు ప్రదానం చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ గిఫ్ట్ బాక్స్‌లు అందజేశారు. కార్యక్రమంలో రేష్మ, లక్ష్మి, జోజమ్మ, మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు, రాజేష్ గౌడ్, ఫణీంద్ర కుమార్, గోపాల్ చౌదరి, రాజు, శ్రీధర్, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్‌లోని రాక్ మౌంట్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ సబిహా బేగం హాజరై మాట్లాడారు. పండుగ ప్రాధాన్యతను నేటితరం చిన్నారులకు తెలియజేయాలన్నారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సయ్యద్ రియాజ్, రాంబాబు, అస్లాం, కృష్ణ, మల్లేష్, శమా, రేణుక పాల్గొన్నారు.

మోతీనగర్: పాండురంగానగర్ కాలనీ పార్కు వద్ద బీజేపీ మహిళా మోర్చా నాయకులు శోభారాజన్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు సద్గుణ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మూసాపేట డివిజన్ కార్పొరేటర కొడిచెర్ల మహేందర్ హాజరయ్యారు.



పంచశీల స్కూల్‌లో..



బహుమతులు అందజేస్తున్న శేరి మమతా సతీష్‌రెడ్డి తదితరులు



రాక్ మౌంట్ పబ్లిక్ స్కూల్‌లో .. కార్పొరేటర్ సబిహా బేగం, విద్యార్థులు



పాండురంగానగర్ కాలనీ పార్కు వద్ద ముగ్గులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

ఘనంగా కూడారై ఉత్సవం



స్వామివారికి సమర్పించిన నైవేద్యాలు

మూసాపేట: కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువు సమీపంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి కూడారై ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం స్వామివారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా భరత్‌నగర్ కాలనీలోని హరిహర క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా కూడారై పూజలు నిర్వహించారు.

రేపటితో ముగియనున్న చేనేత వస్త్ర ప్రదర్శన



వస్త్ర ప్రదర్శనలో కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

మోతీనగర్: చేనేత కళాకారులని మరింత ప్రోత్సహించేందుకే కళాసిల్క్ చేనేత వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేశామని వికాస్ జైన్ అన్నారు. కొన్ని రోజుల నుంచి మోతీనగర్ కమిటీ హాల్‌లో నిర్వహిస్తున్న కళాసిల్క్ చేనేత వస్త్ర ప్రదర్శన సోమవారంతో ముగుస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే పోచంపల్లి చీరలు, బెడ్ షీట్స్, వెస్ట్ బెంగాల్ జందాని చీరలు, రాజస్థానీ కోట చీరలు, మంగళగిరి ఉప్పాడ చీరలు, వెంకటగిరి, ధర్మవరం చీరలు, చేనేత వస్త్రాలు, డ్రెస్ మెటీరియల్, లక్నో చికెన్ వర్క్ కుర్తీస్, గోల్డ్ ఆభరణాలు, వివిధ రకాల బొమ్మలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

వైభవంగా గోదా రంగనాథస్వామి కల్యాణం

రాయదుర్గం: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని గోదా రంగనాథస్వామి కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. ఖాజాగూడలో కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పాఠశాల 25వ వార్షిక వేడుకలు



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

మూసాపేట: కూకట్‌పల్లి వివేక్‌నగర్‌లోని కెనడి ఉన్నత పాఠశాల 25వ వార్షికోత్సవాన్ని ఎస్‌ఆర్‌ఎస్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ మఠం అధ్యక్షులు బోధమయానంద గురూజీ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బీఎస్‌ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సమవర్తన' గ్రాడ్యుయేషన్ డే



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పీఎంఐ ఉపాధ్యక్షుడు మనోహర్

రాయదుర్గం: గోపన్‌పల్లి సేయింట్ జేవియర్స్ పీజీ కళాశాలలో 'సమవర్తన' పేరిట శనివారం గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఆఫ్ ఇండియా (పీఎంఐ) ఉపాధ్యక్షుడు మనోహర్ ఎర్రగుంట్ల జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఎంబీఏ విద్యార్థి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరస్పర సహకారం వంటివి పొందేలా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు .అనుభవాల ద్వారానే బ్రాండ్ ఇమేజ్‌ను నిర్మించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కె సుధీర్, కోశాధికారి నిశిత్‌కుమార్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి రవి, అధ్యాపకులు డాక్టర్ శ్రీలత, శ్వేత, భారతి, అధికారులు రాజు మూర్తి, జయలక్ష్మి, నరేష్ పాల్గొన్నారు.